బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి 8

● బళ్లారి సెషన్స్ కోర్టు న్యాయాధికారి కేజీ శాంతి

పొలాల్లో మొసలి ప్రత్యక్షం

● పరుగులు తీసిన రైతులు



కొప్పళలో ఎరువులకోసం క్యూలో నిల్చున్న రైతులు

అన్నదాతకు తప్పని ఆవేదన

● రాష్ట్రంలో తీవ్రమైన ఎరువుల కొరత ● గంటలకు గంటలు క్యూలో పడిగాపులు కాయాల్సిందే ● సరఫరాకు సహకరించాలని కేంద్రానికి సీఎం లేఖ

బెంగళూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలకు ముందే రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది వేసవి కాలం రెండు మూడు వారాలు కూడా లేకుండానే ముగిసిట్లయ్యింది. ఏప్రిల్ రెండో వారం నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయి. మే నెలలో దాదాపు రాష్ట్రమంతటా వానలు కురిశాయి. దీంతో ముందస్తుగా సాగుపనులు ప్రారంభమయ్యాయి. సాధారణంగా జూన్ రెండోవారం తర్వాత నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక దుక్కి పనులు చేపడతారు. జూన్ నెలాఖరు లేదా జూలై మూడో వారం దాకా విత్తన పనులు కొనసాగుతాయి. మే నెలలోనే దుక్కి పనులు చేపట్టడంతో నిరంతర వర్షాలు కలసివస్తాయని, జూన్ ఆరంభంనుంచే విత్తనపనులు చేపట్టారు. అన్ని రకాల పంటలు సాగు చేసి నెలరోజులు కావడంతో ఎరువులు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. అయితే రాష్ట్రంలో యూరియాతోపాటు అన్ని రకాల ఎరువుల కొరత నెలకొంది.

గంటల తరబడి వేచి ఉండాల్సిందే

రైతులు ఎరువులకోసం క్యూలో గంటలకొద్దీ నిలబడి ఒకటి రెండు బస్తాలు దక్కించుకునే పరిస్థితి ఏర్పడింది. యూరియా కొరత రైతుల్లో తీవ్రమైన నిరాశ కలిగిస్తోంది. రాష్ట్రానికి జూలై వరకు కేంద్రప్రభుత్వం నుంచి 5,34,009 టన్నుల రసాయన ఎరువులు కేటాయించారు. ఇప్పటివరకు 4,30,633 టన్నుల మేర ఎరువులు పంపిణీ చేశారు. రాష్ట్రంలో యూరియాకు అధికంగా డిమాండ్ ఉంది. వాస్తవానికి ఖరీఫ్ కాలానికి జూలై వరకు 6,80,655 టన్నుల యూరియా కావల్సి ఉంది. కేంద్రప్రభుత్వం నుంచి 6.82 మెట్రిక్ టన్నులు కేటాయించారు. 5,26,817 టన్నులు సరఫరా చేసినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. తీరప్రాంత జిల్లాలు ఉడుపి, ఉత్తరకన్నడ, దక్షిణకన్నడతోపాటు పశ్చిమ కనుమలకు అనుబంధమైన కొడగు, శివమొగ్గ, చిక్కమగళూరు ప్రాంతాల్లో నిరంతరంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కానీ ఉత్తరకర్ణాటక జిల్లాల్లోనే ఎరువులకు అధికంగా డిమాండ్ ఉంది. హావేరి, కొప్పళ, రాయచూరు, బళ్ళారి, విజయనగర, కలబురగి, బీదర్ జిల్లాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. హావేరి, గదగ్, బీదర్, బెళగావి, కొప్పళ, బాగల్కోటె, బిజాపూర్, విజయపుర జిల్లాల్లో మొక్కజొన్న, మిరప, కంది విస్తారంగా సాగు చేస్తారు. ప్రస్తుతం కలుపులు తీసి ఎరువులు వేసేందుకు అనుకూలంగా ఉంది. సాధారణంగా పంట పొలాలకు యూరియా, అమ్మోనియం నైట్రేట్, డీఏపీ, సింగిల్ సూపర్ ఫాస్పేట్, పొటాష్ వంటివి మార్కెట్లో ఉంటాయి. అయితే అత్యధికంగా యూరియాను వాడుతారు. వర్షాకాలంలో నీటిని పీల్చడంతోపాటు వేగవంతంగా పైర్ల ఎదుగుదలకు యూరియా దోహద పడుతుందని రైతులు వీటిపై ఆసక్తి చూపుతారు. అవసరమైనంత ఎరువులు అందుబాటులో లేకపోవడంతో రైతులు దుకాణాల వద్ద పడిగాపులు పడే పరిస్థితి ఏర్పడింది. కొప్పళ, హావేరి, కలబురగితోపాటు పలు జిల్లాల్లో రాత్రిపగలు తేడా లేకుండా రైతులు ఎరువులకోసం దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు.



హనుమసాగర ఆగ్రోకేంద్రం వద్ద క్యూలో వేచి ఉన్న రైతులు

యూరియా వచ్చిందే తక్కువ

2025 ఖరీఫ్లో రాష్ట్రానికి 11.17 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించారు. కానీ ఇప్పటివరకు 5,16,959 టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. ఏప్రిల్ నుంచి జూలై వరకు 6.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా అవసరంగా ఉంది. ఎప్పుడు పూర్తిస్థాయిలో కోటా విడుదల కాలేదో సమస్య ఏర్పడింది. కొన్ని కంపెనీలు కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తయారీ కూడా సాధ్యం కావడం లేదని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. యూరియా విడుదలకు అవసరం ఉంది. కానీ ఎక్కడా స్టాక్ లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడేపరిస్థితి ఏర్పడింది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం కర్ణాటకకు 2025 ఖరీఫ్కు అవసరమైనంత కోటా ఎరువులు విడుదల చేశామని, రైతులకు యూరియా లభించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అంటోంది.

కేంద్రం చర్యలు తీసుకోవాలి : సీఎం

రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీలో కొరత ఏర్పడిందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియా విడుదల చేయాలని సీఎం సిద్దరామయ్య కోరారు. కోటాలో పెండింగ్ ఉన్న 1.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర రసాయన, ఎరువులశాఖ మంత్రి జేపీ నడ్డాకు సీఎం సిద్దరామయ్య ఓ లేఖను శుక్రవారం పంపారు. రాష్ట్రానికి 11.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినా ఇప్పటివరకు 5.19 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే విడుదల అయ్యిందని, మిగిలిన కోటా విడుదల చేయాలని లేఖలో ప్రస్తావించారు. ఇదే లేఖను సీఎం ఎక్స్లో పోస్ట్ చేశారు. కేంద్రప్రభుత్వం కూడా వివరణ ఇచ్చింది. రాష్ట్రానికి సరాసరిన 6.30 లక్షల మెట్రిక్టన్నులకు మించి 8.73 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లభ్యమయ్యేలా సకాలంలో కల్పించామని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో 7.08 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు సాగాయన్నారు.

తొలిశనివారం.. భక్తి పారవశ్యం

గోవింద నామస్మరణ మార్మోగింది ..హనుమాన్ ఆలయాలు కిటకిట లాడాయి. శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే స్వామి దర్శనానికి బారులు తీరారు. బళ్లారి నగరంలోని వెంకటేశ్వర నగర్లో వెలిసిన అభయ ఆంజనేయ స్వామికి గంధం అలంకరణతో పూజలు నిర్వహించారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

- బళ్లారి రూరల్, ఆంధ్రజ్యోతి



గంధం అలంకరణలో అభయ ఆంజనేయస్వామి

ప్రజ్వల్కు మరోసారి షాక్



● బెయిల్ పిటిషన్ తిరస్కరణ

బెంగళూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): పని మనిషిపై అత్యాచారం కేసులో అరెస్టు అయిన జేడీఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు మరోసారి బిగ్షాక్ తగిలింది. ప్రజాప్రతినిధుల కోర్టులో దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ తిరస్కరించారు. దీంతో ప్రజ్వల్ జైలుకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రజ్వల్ రేవణ్ణ బెయిల్ కోసం ప్రజా ప్రతినిధులకోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టులలో దాఖలు చేసుకున్న పిటిషన్ను తిరస్కరణకు గురయ్యాయి. రెండోసారి జూన్లో హైకోర్టులో బెయిల్కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నారు. విచారణ జరిపిన ధర్మాసనం కేసు ఉండే కోర్టుకు వెళ్లాలని సూచించింది. అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోగా శుక్రవారం తిరస్కరించారు. దీంతో 14 నెలలుగా జైలులో ఉన్న ప్రజ్వల్ మరింతకాలం జైలుకే పరిమితం కావాల్సి వచ్చింది.

ప్యాకప్..!

● విదేశాల నుంచి తిరిగొచ్చిన దర్శన్
● ఆగిపోయిన డెవిల్ సినిమా షూటింగ్
● బెయిల్ రద్దుపై అభిమానుల్లో ఆందోళన



పోలీస్ భద్రత మధ్య ఎయిర్పోర్ట్లో దర్శన్

బెంగళూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్యకేసులో ఏ2 నిందితుడిగా ఉన్న నటుడు దర్శన్ శుక్రవారం రాత్రి థాయ్ల్యాండ్ నుంచి బెంగళూరుకు తిరిగి వచ్చారు. డెవిల్ సినిమా షూటింగ్ కోసం అతను థాయ్ల్యాండ్ వెళ్లిన విషయం తెలిసిందే. భార్య విజయలక్ష్మి సహా సినిమాబృందంతో పాటు బెంగళూరుకు చేరుకున్నారు. భద్రతా బలగాల బందోబస్తు మధ్య కారుదాకా తీసుకొచ్చారు. హైకోర్టులో దర్శన్కు బెయిల్ లభించింది. దీంతో బళ్ళారి జైలు నుంచి ఆయన బయటకు వచ్చారు. విదేశాలకు వెళ్లేందుకు అనుమతులు పొందారు. కాగా హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్రప్రభుత్వం, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం తీవ్రస్థాయిలో మందలించింది. దర్శన్కు బెయిల్ ఇవ్వడంపై ఘాటుగా వ్యాఖ్యానించింది. అలాంటి తప్పిదం మేం చేయమన్నారు. దీన్నిబట్టి బెయిల్ రద్దు చేస్తారనేది స్పష్టమవుతోంది. దర్శన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించాల్సి ఉంది. తదుపరి విచారణలో ఎటువంటి ఆదేశాలు వస్తాయనేది ఉత్కంఠగా మారింది. కాగా నటుడు దర్శన్కు ఎయిర్పోర్ట్లో భారీ భద్రత కల్పించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయమై హోం మంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ ఎందుకు భద్రత కల్పించారనేది పరిశీలిస్తామన్నారు. అభిమానులు లేదా ఇతరులు చెంతకు వచ్చి ఇబ్బంది పెడతారని బందోబస్తు కల్పించి ఉండవచ్చునన్నారు.



అమరవీరుల స్థూపం అందుకుంటున్న సీఎం సిద్దరామయ్య



కార్గిల్ అమరవీరుల సంస్మరణలో సీఎం

అమరవీరులను స్మరించుకోవాలి : సీఎం

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సీఎం సిద్దరామయ్య అన్నారు. శనివారం బెంగళూరులోని రాష్ట్రీయ సైనిక స్మారకలో కార్గిల్ విజయ్దివస్లో పాల్గొన్నారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు సైనికుల త్యాగాలతోనే సంతోషంగా ఉన్నామన్నారు. కాబట్టి సైనికులకు ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. సైనికులను గౌరవించుకోవడం సంప్రదాయం కావాలన్నారు. కార్గిల్లో ఎంతోమంది వీరమరణం పొందారన్నారు. హోం మంత్రి పరమేశ్వర్, గృహ నిర్మాణశాఖ మంత్రి జమీర్ అహ్మద్తోపాటు ఆర్మీకి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

హాసన్ జిల్లాకు మంత్రి పదవి ఇస్తా

● నా నియోజకవర్గం కంటే అధిక నిధులు : సీఎం




అరసికెరె వేదికపై సీఎం సిద్దరామయ్య తదితరులు

హాసన్ జిల్లాకు మంత్రి పదవి ఇస్తామని శివలింగేగౌడ మంత్రి అయ్యేందుకు తగిన అనుభవం కల్గినవారని సీఎం సిద్దరామయ్య హామీ ఇచ్చారు. శనివారం అరసికెరెలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. -7లో

తుంగభద్రకు కొనసాగుతున్న వరద

● 26 క్రస్ట్‌గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల

బళ్లారి/బళ్లారి గాంధీనగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయానికి మళ్ళీ వరద పోటెత్తుతోంది. జలాశయం పై భాగంలో ఉన్న పశ్చిమ కనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న కారణంగా అధిక ప్రమాణంలో టీబీ డ్యామ్‌కు అధిక ప్రమాణంలో వరద నీరువచ్చి చేరుతోంది. శుక్రారం జలాశయం భద్రతా దృష్ట్యా జలాశయం అధికారులు 26 క్రస్ట్‌గేట్ల నుంచి వరద నీటిని నదికి వదులుతున్నారు. ఇందులో 17క్రస్ట్‌గేట్లు 2.5 అడుగుల మేర ఎత్తి 49,249 క్యూసెక్కులు, 9 క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు3.5 అడుగుల మేర ఎత్తి 35,487 అడుగులు చొప్పున మొత్తం 84,736 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు టీబీ బోర్డు అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రం 5గంటల సమయానికి జలాశయానికి 68,102 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, జలాశయం 1625.32 అడుగుల మేర నీరు చేరగా, 77.54 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు. అధిక ప్రమాణంలో నదికి విడుదల చేస్తున్న నేపథ్యంలో తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించారు.



విద్యుత్ దీప కాంతుల్లో తుంగభద్ర డ్యామ్



వంట గది ముందు మత్తులో పడుకున్న నింగప్ప

మందు మాస్టర్‌పై వేటు

●మద్యం తాగి విధులకు హాజరు
●హెచ్ఎంపై విద్యాశాఖ సస్పెన్షన్ వేటు 8



ఆడపులి సింధు(ఫైల్)

అనారోగ్యంతో ఆడపులి మృతి



పొరుగింటి పై వాలిన భవనం

8

పక్కింటిపై వాలిన భారీ భవనం

విరూపాక్షేశ్వరుడికి లక్ష్మీపూజ

కంప్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా పేరొందిన హంపి పుణ్యక్షేత్రంలో లక్ష్మి (ఏనుగు) ప్రతినిత్యం ఉదయం నదిలో స్నానమాచరించి విరూపాక్షేశ్వరుడి పూజలు చేయడం ఆనవాయితీ. శనివారం లక్ష్మి భక్తి పారవశ్యంతో విరూపాక్షేశ్వరుడిని మోకాళ్లపై మొక్కుతూ కనిపించింది.



మోకాళ్లపై విరూపాక్షేశ్వరుడిని పూజిస్తున్న ఏనుగు లక్ష్మి

● కుక్క బతుకు..!



ఎట్లబ్బా దాటేదీ..! తగిల్తే సచ్చి ఊరుకుంటా..!



ఓ సారూ.. రొంత రోడ్డు దాటిచ్చి పుణ్యం కట్టుకుంటారా..? కుంటిదాన్ని..



కొంచెం ఆగు.. అందిరినీ ఆపేస్తాను..



భయపడాకు.. నేనున్నా కదా.. నెమ్మదిగా దాటుకో..



థ్యాంక్సు సారూ.. ముందరుండి దాటిస్తాండావు..! నీ పెండ్లాం పిల్లోళ్లు సల్లగుండల్ల..!



ఇదిగో.. అక్కడ ఫుట్‌పాత్ ఎక్కు.. ఇంగేం భయం లేదు..!



ఓ సారూ.. పోతాండావా..? ఆకలైతాంది.. తిన్నీకి ఏమైనా కొనీగుడుదూ..!



ఇంటికాడైతే కడుపు నిండా బువ్వ పెడుదును..! ఇదిగో.. బిస్కెట్లు తిను..!



దిష్టి తగిలీని సామీ.. అట్ల సూత్తాండారూ..!

(అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో తచ్చాడుతూ ఉంటుంది ఈ వీధి శునకం. ఏదో వాహనం ఢీకొని దీని వెనక కాళ్లు రెండూ సచ్చుపడిపోయాయి. ఆకలి తీర్చుకునేందుకు రోడ్డు దాటుతూ.. ట్రాఫిక్‌లో నిత్యం వాహనాలకు అడ్డొస్తుంటుంది. ట్రాఫిక్ పోలీసులు ఇలా సాయం చేశారు)

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, అనంతపురం

అరచేతిలో పురసేవలు

● పురమిత్రతో మొబైల్ నుంచే అన్ని వ్యవహారాలు ● అందుబాటులోకి 150 రకాల సేవలు

ధర్మవరం, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్రజల చెంతకే పరిపాలనను తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో పలు రకాల సేవలను ప్రజల చేతిలోకి తెచ్చింది. పురపాలక సేవలను కూడా పౌరుల చెంతకు తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. పట్టణాలు, నగరాల్లో ఉండే ప్రజలకు పౌరసేవలను సులభతరం చేయడం కోసం సేవామిత్ర మాదిరిగా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పట్టణ వాసులు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సివస్తోంది. నగరాల్లో ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. మున్సిపాలిటీలకు పన్నులు కట్టాలన్నా, చార్జీలు చెల్లించాలన్నా, ఏదైనా సమస్యపై ఫిర్యాదు చేయాలన్నా గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాలి. వార్డు సచివాలయాలు వచ్చిన తరువాత వారంతా స్థానిక సచివాలయాల దగ్గరకు వెళుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా అనేక రకాల డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చింది.



రోజుల వ్యవధిలోనే పరిష్కారం

రోజుల వ్యవధిలోనే సమస్యల పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మనచుట్టూ ఉన్న సమస్యను ఫొటో తీసి, వాయిస్ రికార్డుతో టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను రూపొందించారు. పంపిన సమస్య.. సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళుతుంది. పరిష్కారం చూపేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రత బట్టి పరిష్కారం చూపిస్తారు.

యాప్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలంటే..

స్మార్ట్ ఫోన్ వాడేవారు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి పురమిత్ర అని టైప్ చేస్తే యాప్ ప్రత్యక్షమవుతుంది. దాన్ని మొబైల్‌లోకి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తరువాత ఓపెన్ బటన్ క్లిక్ చేసి యాప్‌ను ఓపెన్ చేసుకోవాలి. మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. వాటి పరిధిలోని సచివాలయాన్ని ఎంచుకోవాలి. ఆ తరువాత పేరు మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. ఎంటర్ చేసిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేస్తే యాప్‌లో సేవలకు సంబంధించిన ఆప్షన్లు కనిపిస్తాయి. పబ్లిక్ హెల్త్, మొదలు రెవెన్యూ సేవల వరకూ 8 విభాగాలు కనిపిస్తాయి. మన సమస్య ఏ విభాగానికి సంబంధించినదో.. ఆ విభాగాన్ని టచ్ చేస్తే అందులో పలు రకాల సేవలకు సంబంధించిన ఆప్షన్స్ కనిపిస్తాయి. వాటిని క్లిక్ చేసి మన సమస్యను ప్రభుత్వానికి తెలియజేయవచ్చు.



యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

మున్సిపాలిటీలో ప్రభుత్వం పురమిత్రయాప్‌ను తీసుకువచ్చింది. ప్రజలు ఈ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని దాని ద్వారా సమస్యను తెలపవచ్చు. ఏ సమస్యపై ఫిర్యాదు చేస్తారో అది నేరుగా సంబంధిత అధికారుల వద్దకు చేరుతుంది. దీంతో సమస్యను పరిష్కరిస్తాం. ఇప్పటికే సచివాలయాల్లో ఈ యాప్‌పై ప్రచారం చేశాం. ప్రజలు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

- రాజేశ్వరి, మేనేజర్, ధర్మవరం మున్సిపాలిటీ

యాప్‌ద్వారా 150 సేవలు

పురమిత్ర యాప్ ద్వారా మొత్తం 150 సేవలు అందుబాటులో తెస్తున్నారు. రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు సంబంధించిన 150 రకాల సేవలు అందుబాటులోకి తెచ్చారు.

● పన్ను చెల్లింపులు, కుళాయి చార్జీల చెల్లింపులు, జనన, మరణ, ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, వివాహ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకునే సదుపాయం ఈ యాప్‌లో కల్పించారు.

● తమ ఆవాసాల వద్ద ప్రజలు ఎదుర్కొనే రోజువారీ సమస్యలపై అధికారులకు ఎప్పటికప్పుడు ఫిర్యాద చేయవచ్చు. తాగునీటి సమస్య, విద్యుత్ అంతరాయాలు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ, రహదారుల సమస్యలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసే సదుపాయం ఉంది.

● పారిశుధ్య నిర్వహణకు సంబంధించి దోమలు, వీధికుక్కలు, శ్మశాన వాటికలు, బయో, మెడికల్ వ్యర్థాల తొలగింపు, వీధులను శుభ్రంచేయకపోవడం, గుర్తుతెలియని మృతదేహాలు, సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ, రోడ్ సైడ్ ఆహార కల్తీ, గార్బేజ్ బిన్‌ల ఏర్పాటు, చెత్త తొలగింపు వంటి మొత్తం 53 రకాల సేవలు అందుబాటులో ఉంచారు.

● టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి పార్కింగ్, అనధికార ప్రకటనలు, బోర్డులు, హోర్డింగులు, ట్రీగార్డులు, అనధికార కట్టడాలు, కమ్యూనిటీ హాళ్ల దుర్వినియోగం, ప్రమాదకరంగా ఉన్న తీగలు, సెల్ టవర్లు, మార్కెట్ సమస్యలు, ఫుట్‌పాత్‌ల నిర్వహణ, అక్రమణ వంటి 13 రకాల సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చు.

● నీటి సరఫరాకు సంబంధించి 4 సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించి 12, పాలనా పరమైనవి 6, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 16, వీధి దీపాల సమస్యపై 3, రెవెన్యూ విభాగానికి సంబంధించి 12 సేవలు ఈ యాప్‌లో అందుబాటులోకి తెచ్చారు. వీటికి సంబంధించిన సమస్య తలెత్తినప్పుడు ఇంటి నుంచే ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

లేపాక్షి శిల్పకళ అద్భుతం

కర్ణాటక రాష్ట్ర గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి మెహతా



ఏడు శిరస్సుల నాగేంద్రుడి వద్ద మెహతా, కుటుంబ సభ్యులు

లేపాక్షి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన దుర్గా వీరభద్రస్వామి ఆలయంలోని శిల్పకళలు అద్భుతమని కర్ణాటక రాష్ట్ర గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పంకజ్‌కుమార్ మెహతా అన్నారు. శనివారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ గైడ్ రఘు ఆలయ విశిష్టతను వివరించారు. ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిన కల్యాణమండపం, సీతాదేవి పాదం, వేలాడే స్తంభాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆలయ శిల్ప, చిత్రకళలు అద్భుతంగా ఉన్నాయని ఆనాటి శిల్పుల నైపుణ్యాన్ని కొనియాడారు.

వైభవంగా సత్యసాయి రథోత్సవం

చిలమత్తూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు, సత్యసాయి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రథంలో సాయి చిత్రపటాన్ని ఊరేగించారు.

సెక్టోరల్స్ ఎంపికకు అడుగులు

అనంతపురం విద్య/కొత్తచెరువు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్షలో ఏడాదిగా ఖాళీగా ఉన్న కీలకమైన సెక్టోరల్స్ పోస్టుల భర్తీకి అధికార యంత్రాంగం అడుగులు వేస్తోంది. గత జూన్‌లో ఆరు సెక్టోరల్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. వీటికి 171 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే నియామకాలను యంత్రాంగం పట్టించుకోలేదు, పైగా కొందరు టీచర్లను డెప్యుటేషన్ వేసుకున్నారు. దరఖాస్తులు స్వీకరించి నెలరోజులు కావస్తున్నా నియామకాలు జరపకపోవడంపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో ఎస్ఎస్‌ఏ అధికారులు సెక్టోరల్స్ నియామకాలకు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఇదివరకే వచ్చిన దరఖాస్తులను పరిశీలించడానికి పది మందితో కమిటీని నియమించారు. అనంతపురం, గుత్తి డివిజన్‌ల డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి, గార్లదిన్నె ఎంఈఓ వెంకటరమణనాయక్, బుక్కరాయసముద్రం ఎంఈఓ లింగానాయక్, శ్రీనివాసరావు, హైస్కూల్ హెచ్‌ఎంలు శ్రీనివాసులు (పాలవెంకటాపురం), ఎర్రిస్వామి (గుండ్లపల్లి), రోషన్‌బాషా (వేపులపర్తి), ప్రహ్లాదనాయుడు (శింగానహళ్లి) పీఆర్‌పీ ప్రసాద్ (రాప్తాడు) లక్ష్మీశిరీషా (వెంకటాద్రిపల్లి)లను నియమించారు. ఈమేరకు ఎస్ఎస్‌ఏ ఏపీసీ శైలజ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కమిటీ సెక్టోరల్ పోస్టుల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హుల జాబితా తయారు చేస్తారు. అర్హత మేరకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

వీరే అర్హులు..

ఈ పోస్టులకు శ్రీసత్యసాయిజిల్లాలో పనిచేస్తున్న వారు మాత్రమే అర్హులు. సస్పెండ్ అయిన వారు, గతంలో ఏపీ సమగ్రశిక్ష కార్యాలయంలో పనిచేస్తూ సరెండర్ అయినవారు అనర్హులు. నిర్ణీత వయస్సు 28-07-25 నాటికి 55 సంవత్సరాలలోపు ఉండాలి. ప్రతి పోస్టుకు విడివిడిగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ధ్రువీకరణ పత్రాలు జత పరచని దరఖాస్తులను తిరస్కరిస్తామని డీఈఓ తెలిపారు.

నేర రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయం

● శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): నేర రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. అర్ధవార్షిక నేరసమీక్ష సమావేశంలో భాగంగా శనివారం ఆమె బెస్టు పోలీసింగ్‌పై మాట్లాడారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే నేరాల సంఖ్య 27శాతం తగ్గిందన్నారు. హత్యలు హత్యాయత్నాలు 36 శాతం తగ్గాయని, 41 శాతం క్రైం రేట్ తగ్గిందన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, హత్యకేసులు, పోక్సో, అత్యాచారం, డెకాయిట్ కేసులు, వాహనాల దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ తదితర కేసులలో దర్యాప్తు, రికవరీ గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ఏడాదికాలంగా ప్రత్యేక పటిష్టమైన ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామన్నారు. రోడ్డుప్రమాదాలు, వైట్‌కాలర్ నేరాలను తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు వస్తారని, అందుకనుగుణంగా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామన్నారు. రోడ్డుప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ట్రాన్స్‌పోర్టు అధికారి కరుణాసాగర్‌రెడ్డి వివరించారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో మాట్లాడుతున్న ఎస్పీ రత్న

ప్రతిభకు పురస్కారాలు

వివిధ కేసులను త్వరగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన 57 మంది పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలను అందచేశారు. కార్యక్రమం లో అడిషనల్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్ సృజనా, డీడీఓ రాంనాయక్, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, జిల్లా ఫైర్ ఆఫీసర్ మాధవనాయుడు, అడిషనల్ పీపీలు ఏపీపీలు లక్ష్మీనారాయణ, పద్మజ, ఈగల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, డీఎస్పీలు విజయ్‌కుమార్, నరసింగప్ప, శివనారాయణ, మహేష్, అదినారాయణ, శ్రీనివాసులు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసమే పీ-4

● కలెక్టర్ టీఎస్ చేతన్

లేపాక్షి, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేదల అభివృద్ధి కోసమే పీ-4ను ప్రభుత్వం అమలు చేస్తోందని కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. కంచిసముద్రంలో శనివారం పీ-4పై నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని విద్యావంతులు, ఎన్ఆర్ఐలు, ఉపాధ్యాయులు, అన్నివర్గాలవారు ఇందులో భాగస్వాములు కావాలని, పేదరిక నిర్మూలనకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాల దత్తత మార్గదర్శకుల ఎంపిక, లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్య, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వారిని గుర్తించి, చేయూతనివ్వాలని, వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీఓ నరసింహమూర్తి, సర్పంచ్ గంగలక్ష్మమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

బదిలీ టీచర్ల జీతాలపై ఇంత నిర్లక్ష్యమా..?

● ఏపీటీఎఫ్ జిల్లా నేతల మండిపాటు



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాయల వెంకటేష్

అనంతపురం విద్య, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల బదిలీ అయిన వందలాది మంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ఏపీటీఎఫ్ జిల్లా నేతలు మండిపడ్డారు. శనివారం ఉపాధ్యాయ భవన్‌లో ఏపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, పూర్వపు రాష్ట్రకార్యదర్శి నరసింహులు తదితరులు మాట్లాడుతూ.. జూన్, జూలై నెలల జీతాలు ఇవ్వకపోవడంతో అనేకమంది టీచర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్యాడర్‌స్ట్రెంత్ తేలలేదని, పొజిషన్ ఐడీలు కేటాయించలేదని చెబుతూ జీతాలు ఇవ్వకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బదిలీ టీచర్లందరికీ జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోధన చేయకుండా నానా యాప్‌ల పేర్లతో టీచర్లకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు నాగరాజు, మోహన్‌రెడ్డి, నరేష్‌కుమార్, సర్దార్‌వలి పాల్గొన్నారు.

శాంపుల్స్

పెద్దాస్పత్రికి పెరిగిన

రోగుల తాకిడి

కిటకిటలాడుతున్న పరీక్ష కేంద్రాలు

వైద్యపరీక్షల కోసం తప్పని నిరీక్షణ

తీరని 'సెంట్రల్'ల్యాబ్ కష్టాలు



కిటకిటలాడుతున్న పెథాలజీ, బయోకెమిస్ట్రీ శాంపిల్స్ సేకరణ కేంద్రం

రోగులతో కిక్కిరిసిన మైక్రో బయాలజీ రక్తపరీక్షల విభాగం



అనంతపురం వైద్యం, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే రోగులకు కష్టాలు తప్పడంలేదు. 12వ ఓపీలోని మూడు ఇరుకైన గదుల్లోనే రక్తపరీక్షల ప్రక్రియను నిర్వహిస్తున్నారు. మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, పెథాలజీ విభాగాలను ఒక్కో గదిలో ఏర్పాటుచేసి రోగులనుంచి శాంపిల్స్(రక్తం, మూత్రం ఇతర నమూనాలు) సేకరిస్తున్నారు. రోజు 2వేల మంది వరకు ఓపీకి వస్తున్నారు. వారిలో 50శాతం వరకు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు రాస్తున్నారు. ఈ నేపథ్యంలో 12వ ఓపీలోని రక్తపరీక్షల విభాగంలో రోగులకు గంటల తరబడి నిరీక్షణ తప్పడంలేదు. డాక్టర్ సూచించిన పరీక్షలకు శాంపిల్ ఇవ్వాలంటే చుక్కలు కనబడుతున్నాయని రోగులు వాపోతున్నారు. అనంతపురం పెద్దాస్పత్రిలో వైద్య సేవలు బాగున్నాయన్న ప్రచారం జిల్లా సరిహద్దులు దాటడంతో ఇతర జిల్లాల రోగులు కూడా ఇక్కడికి వస్తున్నారు. ముఖ్యంగా మోకాళ్ల నొప్పి, హృద్రోగం, అపెండిసైటిస్ తదితర బాధితులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో 12వ ఓపీలోని రక్తపరీక్షల విభాగంలో రోజుకు 300నుంచి 500వరకు రోగులు సంఖ్య నమోదవుతోంది. వారందరికీ శాంపిల్స్ తీసేందుకు ల్యాబ్ టెక్నీషియన్లు నానా తంటాలు పడుతున్నారు. కొన్ని పరీక్షలు అక్కడికక్కడే నిర్వహించినా ఎక్కువ పరీక్షల కోసం ల్యాబ్స్‌కు పంపాల్సి వస్తోంది.

అన్నీ ఒకేచోట

రక్తపరీక్షలను మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, పెథాలజీ ఈ మూడు విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. సీబీపీ, ఏఈసీ, ఈఎస్ఆర్, బీటీసీటీ తదిర రక్తపరీక్షలు పెథాలజీ విభాగంలో చేస్తారు. బయో కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్, యూరియా, సీరం క్రియాటినైన్, ఎల్ఎఫ్‌టీ, లిపిడ్, ఫ్లూయిడ్ అనాలసిస్, ఎలెక్ట్రోలైడ్స్, కాల్షియం, యూరిక్ యాసిడ్, థైరాయిడ్ తదితరాలు చేస్తారు. కల్చర్, హెచ్‌బీఎస్ఏజీ, హెచ్‌సీవీ, వీడీఆర్ఎల్, వైడల్, డెంగీ, సీఆర్పీ, ఆర్ఏ, ఏఎస్ఓ వంటి పరీక్షలను మైక్రో బయాలజీ విభాగంలో నిర్వహిస్తారు. ఈ మూడు విభాగాలను చిన్నగదుల్లో ఏర్పాటు చేయడంతో వందలాది మంది రోగులతో నిత్యం కిటకిటలాడుతున్నాయి.

ఎన్ఎంసీ నిబంధనలు బేఖాతరు

జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) నిబంధనల మేరకు వైద్య కళాశాలకు అనుబంధ ఆసుపత్రుల్లో రక్తపరీక్షల నిర్వహణ కోసం సెంట్రల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలి. మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, పెథాలజీ ఈ మూడు విభాగాలను ఒకే కేంద్రంలో ఉండేలా సెంట్రల్ ల్యాబ్‌ను రూపొందించాలి. అయితే పెద్దాసుపత్రిలో శాంపిల్స్ మాత్రం ఒకచోట సేకరిస్తూ.. ల్యాబ్‌లను వేరువేరు ప్రాంతాల్లో ఏర్పాటుచేశారు. సేకరించిన శాంపిల్స్ ఆయా ల్యాబ్‌లకు విధిగా తీసుకెళ్లాలి. అయితే ఎన్ఎంసీ నిబంధనలు విస్మరిస్తూ రక్తపరీక్షల కష్టాలను కేంద్రీకృతం చేశారని రోగులు మండిపడుతున్నారు.

త్వరలోనే సెంట్రల్ ల్యాబ్

- ప్రొఫెసర్ ఆత్మారామ్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

ఎన్ఎంసీ నిబంధనల మేరకు సెంట్రల్ ల్యాబ్‌ను త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నాం. రక్తపరీక్షల నిర్వహణ కష్టాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి(సీఎస్ఆర్) కింద నిధులను ఇప్పించేందుకు హామి ఇచ్చారు. దాదాపు రూ.50లక్షల వరకు నిధులను సమకూర్చేందుకు కలెక్టర్ చొరవ చూపారు. ఆ మేరకు సెంట్రల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసేలా ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్లకు ప్రతిపాదనలు పంపాం.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కామ్...

డాక్టర్ అబ్దుల్‌కలాం (వర్ధంతి)



'భారతరత్న' గ్రహీత డాక్టర్ అబ్దుల్‌కలాం 1931 అక్టోబరు 15న రామేశ్వరంలో జన్మించారు. రాష్ట్రపతిగా 2002 నుంచి 2007 వరకు వ్యవహరించారు. అంతకు ముందు సుమారు నాలుగు దశాబ్దాలపాటు ఇస్రో, డీఆర్‌డీఓలలో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా వ్యవహరించి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందారు. పోఖ్రాన్‌లో 1998లో నిర్వహించిన అణు పరీక్షలలోనూ కీలకంగా వ్యవహరించారు. విద్యను ఎంతో ప్రోత్సహించారు. ఎన్నో పుస్తకాలు రాశారు. పద్మభూషణ్, పద్మవిభూషణ్, వీర్‌సావర్కర్ పురస్కారం, పలు యూనివర్శిటీల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు. 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పేరిట ఆటోబయోగ్రఫీ రాశారు. 2015 జూలై 27న కన్నుమూశారు.

డి. మధుసూదనరావు (జయంతి)



సినీరంగంలో అత్యున్నతమైన 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కార గ్రహీత దుక్కిపాటి మధుసూదన రావు 1917 జూలై 27న కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో జన్మించారు. తెలుగు సినీ నిర్మాత, రచయితగా రాణించారు. రఘుపతి వెంకయ్య అవార్డు వంటి ఉన్నత గౌరవాలు అందుకున్నారు. 'అన్నపూర్ణ పిక్చర్స్' సొంత బ్యానరుపై 22 సినిమాలు రూపొందించారు. మానవతా విలువలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. తోడికోడళ్ళు, మాంగల్య బలం వంటి హిట్ సినిమాలు రూపొందించారు. అక్కినేని నాగేశ్వరరావు, వహీదా రెహమాన్ వంటి ప్రముఖులను సినిమా రంగానికి ఆయనే పరిచయం చేశారు. 'డాక్టర్ చక్రవర్తి' సినిమాకు నంది అవార్డు దక్కింది. నాలుగు జాతీయ సినీ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. 2006 మార్చి 26న కన్నుమూశారు.

విశ్వమోహన్‌భట్ (పుట్టినరోజు)



'పద్మభూషణ్' గ్రహీత పండిట్ విశ్వమోహన్‌భట్ 1950 జూలై 27న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జన్మించారు. హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంలో ప్రత్యేకించి 'మోహన వీణ'ను వాయించడంలో పేరొందారు. హవాయి గిటార్‌కు అదనంగా 14 తీగలు అమర్చి మొత్తం 20 తీగలతో 'మోహన వీణ'గా ఇండియనైజ్ చేశారు. దేశీయ, పాశ్చాత్య సంగీతాన్ని మేళవించి తనదైన ప్రతిభను కనబరిచారు. ఐదు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కచేరీలు ఇచ్చారు. 1993లో 'ఏ మీటింగ్ బై ది రివర్ ఆల్బమ్‌కు ఉత్తమ సంగీత గ్రామీ అవార్డు దక్కింది. పద్మశ్రీ, పద్మ భూషణ్ సంగీత నాటక అకాడమీ అవార్డు, నేషనల్ తాన్‌సేన్ అవార్డు, గ్లోబల్ మ్యూజిక్ అవార్డు, సెయింట్ పీటర్స్‌బర్గ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ తదితర గౌరవాలు అందుకున్నారు.

అలెన్ బోర్డర్ (పుట్టినరోజు)



అలెన్ రాబర్ట్ బోర్డర్ 1955 జూలై 27న ఆస్ట్రేలియా దేశం న్యూసౌత్ వేల్స్ ప్రాంతంలో జన్మించారు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు కేప్టెన్‌గా వ్యవహరించి అంతర్జాతీయ క్రికెటర్‌గా, కామెంటేటర్‌గా రాణించారు. 156 టెస్ట్‌మ్యాచులు, 27 సెంచరీలు సాధించారు. టెస్టులలోనూ, వన్డేలలోనూ సత్తా చాటుకున్నారు. 11,174 పరుగులు చేసి రికార్డు సృష్టించారు. ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేంలో గుర్తింపు పొందారు. ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా సభ్యుడిగా, ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియాగా గుర్తింపు పొందారు. ఆస్ట్రేలియన్ స్పోర్ట్స్ మెడల్ పురస్కారం, 2021లో ఆస్ట్రేలియా పోస్ట్ లెజెండ్ ఆఫ్ క్రికెట్ గౌరవం అందుకున్నారు.

చిత్ర (పుట్టినరోజు)



ప్రముఖ నేపథ్య గాయని చిత్ర 1963 జూలై 27న కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో జన్మించారు. పూర్తి పేరు కృష్ణన్ నాయర్ శాంత కుమారి (కేఎస్) చిత్ర. గాయనిగానే కాక కర్ణాటక సంగీతంలోనూ రాణించారు. కేరళ రాష్ట్రంలో కల్చరల్ ఐకాన్‌గా గుర్తింపు పొందారు. నాలుగు దశాబ్దాలలో వివిధ భాషలలో 25వేలకు పైగా పాటలు పాడారు. మెలోడీ క్వీన్, నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియాగా పేరొందారు. పద్మభూషణ్, 'పద్మశ్రీ' అవార్డు, 36 రాష్ట్రాలనుంచి వివిధ సినీ పురస్కారాలు అందుకున్న గాయనీమణి. జాతీయ, అంతర్జాతీయ వేడుకల్లోనూ సత్కారాలు పొందారు. ప్రపంచంలో పేరొందిన లండన్‌లోని రాయల్ అల్బర్ట్‌హాల్‌లో పాటలు పాడిన దక్షిణాదికి చెందిన ఏకైక గాయనీమణి కావడం గమనార్హం. ది గ్రేటెస్ట్ ఇండియన్ సింగర్‌గా బ్రిటీష్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌నుంచి అరుదైన గౌరవం పొందారు.

మార్కెట్‌లోకి మహీంద్రా కొత్త కారు

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మహీంద్రా కంపెనీ మార్కెట్‌లోకి కొత్త కారును లాంఛనంగా విడుదల చేసింది. బెంగళూరులో ఎస్‌యూవీ తయారీ కంపెనీ మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ రివ్ ఎక్స్ సిరీస్ వాహనాన్ని మార్కెట్‌లోకి తెచ్చింది. నగరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ మోడల్‌ను రూ.8.94 లక్షలుగా నిర్ణయించినట్టు తెలిపారు.



హరిహరేశ్వస్వామి ఆలయంలోని కోదండరామస్వామికి అలంకరణ



కురుటుహళ్ళిలోని వీరాంజనేయస్వామికి వెన్నతో అలంకరణ



బూరగమాకలహళ్ళిలోని వీరాంజనేయస్వామికి తమలపాకుల అలంకరణ



హర్డిపుర వేంకటరమణస్వామి ఆలయంలో భక్తులు



శిడ్లఘట్టలో శ్రీవారికి ప్రత్యేక అలంకరణ



గడిదంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి

శ్రావణ శనివార శోభ

» ఆలయాలలో భక్తుల సందడి

విజయపుర, జూలై 26 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శనివారం పురస్కరించుకుని దేవనహళ్ళి తాలూకా విజయపుర పట్టణం హార్డిపురలోని లక్ష్మీ వేంకటరమణ దేవాలయం సహా పలు ఆలయాలలో విశేషపూజలు కొనసాగాయి. పలు ఆలయాలలో ఎటుచూసినా భక్తుల సందడి నెలకొంది. కార్యసిద్ధి ఉత్తరముఖి భక్త అంజనేయ స్వామికి పవమాన పారాయణ, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. పట్టణంలోని కెరెకోడి సమీపాన గల శనైశ్చరస్వామి దేవాలయం, అయ్యప్పస్వామి దేవాలయం, పంచముఖి ఆంజనేయ, బలిజపేటలోని లక్ష్మీవెంకటరమణస్వామి దేవాలయం, పుర గ్రామంలోని శనైశ్చర దేవాలయం, దేవనహళ్ళి రోడ్డులోని వీరాంజనేయస్వామి ఆలయం, శిడ్లఘట్ట రోడ్డులోని అభయ ఆంజనేయస్వామి తదితర ఆలయాలలో ప్రత్యేక పూజల్లో భక్తుల సందడి ఉంది.

శిడ్లఘట్టలో...

శిడ్లఘట్ట: శ్రావణ శనివారం పురస్కరించుకుని పట్టణంలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. తాలూకాలోని బెళ్ళూటిగేట్ సమీపానగల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సుప్రభాతసేవ, అభిషేకం, అలంకరణలు కొనసాగాయి. తులసి సహా వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తలకాయలబెట్టపై గల ఆలయంలోనూ, వాసవిరోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఫిలేచర్ క్వార్టర్స్‌లోని మహాగణపతి, గాయత్రిదేవి, శనిమహాత్మ ఆలయాలలో ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బాగేపల్లిలో..

బాగేపల్లి: పట్టణ శివారులోని గడిదం ఆలయంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేషపూజలు కొనసాగాయి. రెండో తిరుపతిగా పేరొందిన గడిదంలో శ్రావణ శనివారం నేపథ్యంలో భక్తుల తాకిడి పెరిగింది. ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రకాశ్‌స్వామి నేతృత్వంలో విశేష పూజా కైంకర్యాలు కొనసాగాయి. స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించారు. గోవిందా గోవిందా అంటూ భక్తులు దర్శనం చేసుకున్నారు. తాలూకా వ్యాప్తంగా పలు ఆలయాలలో ప్రత్యేకపూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చింతామణి తాలూకాలో...

చింతామణి:: శ్రావణ శనివారం పురస్కరించుకుని చింతామణి పట్టణం సహా తాలూకా వ్యాప్తంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. పట్టణంలోని అజాద్‌చౌక్‌లోని హరిహరేశ్వరస్వామి దేవాలయంలోని ఉమామహేశ్వర, కోదండరామస్వామి, వెంకటరమణస్వామి మూర్తులకు ప్రత్యేక అభిషేకం, పుష్పాలంకరణ, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పట్టణ శివారులోని కోలారు రోడ్డులోని కురుటు హళ్ళిలోగల వీరాంజనేయస్వామికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, ఆంజనేయస్వామికి వెన్న అలంకరణ చేశారు. మహామంగళారతి అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భూరగమాకలహళ్ళి వీరాంజనేయస్వామికి తమలపాకుల అలంకరణ చేశారు. ఆలంబగిరిలోని వేంకటరమణస్వామి దేవస్థానం, పట్టణంలోని నారసింహపేటలోగల వీరాంజనేయస్వామి, పట్టణంలోని బెంగళూరు రోడ్డులోగల శనిమహాత్మ దేవాలయాలలోనూ విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది.

విద్యార్థులకు ఘనస్వాగతం

ముళబాగిలు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పెద్దలు చెప్పే బుద్ధిమాటలు వినకపోవడంతో నేటి యువత దారి తప్పుతోందని రామప్రియ విద్యాసంస్థ పాలకవర్గం ముఖ్యులు ప్రసాద్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. పట్టణ శివారులోని కళాశాలలో ప్రథమ పీయూసీ విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పెద్దలు చెప్పే మంచిని గ్రహించి సన్మార్గంలో సాగాలని హితవు పలికారు. టూర్లకు వెళ్లిన వేళ నిర్లక్ష్యం తదితర కారణాలతో నీటిపాలైన ఘటనలు ఏడాదికి 20దాకా ఉంటున్నాయన్నారు. అయినా కూడా విద్యార్థులలో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. కాగా కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థులలో నేర్చుకునే సామర్థ్యం తగ్గిందని అందుకే ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 33కు తగ్గించారన్నారు. ఇకనైనా చదువుపట్ల తగిన దృష్టి సారించి ఉన్నత లక్ష్యంకోసం శ్రమించాలన్నారు.



ఫ్రెషర్స్‌డేలో పాల్గొన్న విద్యార్థులు తదితరులు

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కన్నడ బెళగు వేదిక అధ్యక్షుడు సుబ్రమణి తదితరులు పాల్గొన్నారు.

అర్థవంతంగా గురువందన



అధ్యాపకులకు ఆత్మీయ సత్కారం

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సౌందర్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువందనా కార్యక్రమం శనివారం అర్థవంతంగా సాగింది. భారతీయ శిక్షణామండలి జాతీయ సంఘటనా కార్యదర్శి బీఆర్ శంకరానంద్ మాట్లాడుతూ గురుపరంపర లేకుంటే జ్ఞానకోశం ఖాళీ అయ్యేదన్నారు. అందుకే గురువు ప్రాధాన్యతను తెలియచేసేలా వ్యాసపూర్ణిమ రోజున వేదవ్యాస మహర్షికి గౌరవం తెలిపే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇది గురుశిష్యుల మధ్య అనుబంధాన్ని పెంచుతుందన్నారు. ఇదే సందర్భంగా ఐఐటీ మద్రాస్, ఐఐఎస్‌సీ సంయుక్తంగా స్థాపించిన స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో బెంగళూరు ఉత్తర యూనివర్సిటీ ప్రొఫెసర్ నిరంజన వానళ్ళి, మైసూరు కేఎస్‌ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ శరణప్ప, కొడగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అశోక్ ఎస్ ఆలూరు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడిని కలిసేందుకు వెళ్లగా కిడ్నాప్

» రూ.2.5 కోట్లు డిమాండ్ - నలుగురి అరెస్టు

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దుబాయ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ కంపెనీ మేనేజర్ లారెన్స్ మెల్విన్ బెంగళూరులోని ఓ హోటల్‌లో ఉన్నారు. లారెన్స్‌కు మహిమ అనే ఫ్రెండ్ ఫోన్ చేసి కలుద్దామన్నారు. ఈనెల 15న తెల్లవారున 3 గంటలకు మహిమ క్యాబ్ పంపారు. లారెన్స్ క్యాబ్‌లో బయల్దేరారు. మార్గమధ్యంలో కారులోకి వచ్చిన నిందితుడు ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లి దాడి చేశాడు. తొలుత రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత రూ.2.5కోట్లు ఇస్తే వదిలేస్తామని బెదిరించారు. లారెన్స్ ఫోన్‌కు స్పందించకపోవడంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం పోలీసులదాకా వెళ్లిందని తెలుసుకున్న వారు యశ్వంతపుర వద్ద వదిలేసి పరారీ అయ్యారు. అతను కోలుకున్నాక ఫ్రెండ్ మహిమతో కలసి 8మందిపై అశోక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లారెన్స్ మెల్విన్‌ను 8 రోజులపాటు కిడ్నాపర్లు అతడిని ఉంచుకున్నారు. వారి చెరనుంచి బయటకు వచ్చాక తల్లికి కిడ్నాప్ విషయం తెలిపారు. కిడ్నాప్‌కు పాల్పడినవారంతా విజయపుర జిల్లాకు చెందినవారు. వివిధ పనుల నిమిత్తం బెంగళూరుకు వచ్చి స్థిరపడ్డారు. కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు ఆధారంగా నలుగురిని గుర్తించిన అశోక్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారిలో మహ్మద్ అసిఫ్ (42), మహ్మద్ సుహైల్ (25), సల్మాన్ పాషా (22), మహ్మద్ నవాజ్ (27)లు పట్టుబడినవారు. మిగిలినవారికోసం గాలింపులు జరుపుతున్నట్టు డీసీపీ అక్షయ్ ఎం హాకే తెలిపారు.

పరిశ్రమలకు సహకారం

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల ప్రగతికి నేషనల్ ఇండస్ట్రీస్ రీసెర్చ్ అండ్ డెవలెప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్‌ఐఆర్‌డీసీ) ద్వారా ఎంతో అనుకూలం కానుందని ప్రాంతీయ కేంద్రం చైర్మన్ వేంపల్లి అమ్‌నుల్లా తెలిపారు. కోరమంగలలో ఎన్‌ఐఆర్‌డీసీ దక్షిణభారతీయ ప్రాంతీయ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందులో భాగంగానే ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పారిశ్రామిక ప్రగతి, ఆర్థిక స్వావలంబనలు ఎన్‌ఐఆర్‌డీసీ ప్రధాన ఉద్దేశ్యాలన్నారు. పరిశ్రమలకు సంబంధించి పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో రీజనల్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. దక్షిణభారత వ్యాప్తంగా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి ఇదో వేదిక కానుందన్నారు.



ఎన్‌ఐఆర్‌డీసీ ప్రాంతీయ కేంద్రం ప్రారంభంలో ప్రముఖులు

పోటీ యుగంలో నిరంతరం అభ్యాసం

» మాజీ మంత్రి ఎన్ మహేశ్



వేదికపై మాజీ మంత్రి ఎన్ మహేశ్ తదితరులు

శిడ్లఘట్ట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పోటీ యుగంలో రాణించాలంటే నిరంతరం అభ్యాసం చేయాలని మాజీ మంత్రి ఎన్ మహేశ్ అభిప్రాయపడ్డారు. పట్టణ శివారులోని హండిగనాళ బాలాజికల్యాణ మండపంలో శారదా విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఏఆర్‌ఎం పీయూ కళాశాల 2025 వార్షిక శ్రేయోస్తు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శారీరక మానసిక స్థైర్యం నింపేలా కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలన్నారు. జ్ఞానార్జనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవడంతోపాటు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శారదా విద్యాసంస్థ అధ్యక్షుడు మునిరత్నం, ట్రస్టుకు చెందిన శంకర్, సైకియాట్రిస్ట్ యోగీశ్ మాస్టర్, లియోక్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ సాహితీవేత్త జననాగప్ప, లక్ష్మీవిద్యాసంస్థ అధ్యక్షుడు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయంతో జీవితానికి సార్థకత : శ్రీధర్

మహదేవపుర, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పేదలకు సాయం చేయడం ద్వారా జీవితానికి సార్థకత సాధ్యమని వర్తూరు వార్డు బీసీ వర్గాల ప్రముఖుడు, బీజేపీ నాయకుడు బీఎస్ శ్రీధర్ అభిప్రాయపడ్డారు. పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, స్నేహితులతో కలసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి లింబావళి మార్గ దర్శకంలో పుట్టినరోజు వంటి సందర్భాలలో ఏటా సామాజిక సేవలలో భాగంగా భగవద్గీత పుస్తకాలు, పేదలకు ఆహార సామగ్రి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎన్ఆర్ శ్రీధర్, ఎల్ రాజేశ్, బిగ్‌బాస్ ఫేం వర్తూరు సంతోష్, భూన్యాయమండలి మాజీ సభ్యుడు కేఎన్ బాబురెడ్డి, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆహార సామగ్రి అందజేస్తున్న శ్రీధర్ తదితరులు

అమరవీరులకు నివాళులు



కార్గిల్ విజయోత్సవంలో విద్యార్థులు తదితరులు

బాగేపల్లి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు. డీసీసీ బ్యాంకు వద్ద కార్గిల్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సైనికుల ధైర్య సాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని రిటైర్డు సైనికుడు అమరనాథబాబు అభిప్రాయపడ్డారు. వీరయోధుల త్యాగ బలిదానాలను స్మరించారు. అమరుడైన రఫీవుల్లా చిత్రపటానికి నివాళులు అర్పించారు. పురసభ మాజీ అధ్యక్షుడు బీఆర్ నరసింహనాయుడు, పురసభ ముఖ్యాధికారి శ్రీనివాస్, అధ్యక్షుడు ఏ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు సుజాత నరసింహనాయుడు, సభ్యులు నంజుండప్ప, శ్రీనివాసరెడ్డి, నిమాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఒడయార్ సాధనలతో

సీఎం సిద్దూను పోల్చడమా..?

» మండిపడ్డ ఎంపీ యదువీర్

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మైసూరు ప్రాంతాన్ని యదువంశం నాల్వడి కృష్ణరాజ ఒడయార్ కంటే సీఎం సిద్దరామయ్య అభివృద్ధి చేశారని ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్ర సిద్దరామయ్య వ్యాఖ్యానించారు. మైసూరులో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మైసూరు ప్రాంతాన్ని సీఎం హోదాలో సిద్దరామయ్య ఎంతో అభివృద్ధి చేశారని, ప్రతిపక్షాలు అనవసరంగా విమర్శలు చేస్తాయన్నారు. సెప్టెంబరులో రాజకీయ సంచలనం ఉంటుందంటే సీఎం మార్పు అని కాదన్నారు. మైసూరు ప్రాంతాన్ని నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ కంటే ఎక్కువ అభివృద్ధి చేశారన్నారు. యతీంద్ర వ్యాఖ్యలపై మైసూరు ఎంపీ, మైసూరు సంస్థాన యువరాజు యదువీర్ శనివారం స్పందించారు. మైసూరు రాజుగా, ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అవి ప్రజల ముందు ఉన్నాయన్నారు. రాజవంశస్తుడిగా నేను మాట్లాడితే బాగుండదన్నారు. సమస్యలను దారి తప్పించేందుకు మైసూరు సంస్థానాన్ని తెరపైకి తేకూడదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, పన్నుల పేద వ్యాపారులను హింసించడం మానాలన్నారు. ఇదే విషయమై మాజీ ఎంపీ ప్రతాప్ సింహ తీవ్రంగా స్పందించారు.

అహంకారంతో మాట్లాడడం సరికాదు : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ విశ్వనాథ్ స్పందిస్తూ అహంకారంతో మాట్లాడడం సరికాదన్నారు. సిద్దరామయ్య వంశం ఎక్కడనుంచి ఎక్కడిదాకా పనిచేసిందో తెలుసన్నారు. సిద్దరామయ్య ఆయన కుమారుడు యతీంద్రలు అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. సిద్దరామయ్య ఏమైనా వారి తాత, తండ్రి ఆస్తుల ద్వారా అభివృద్ధి చేశారా..? అని ప్రశ్నించారు. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్‌తో పోల్చదగిన రాజకీయ నాయకులు దేశంలోనే లేరన్నారు. మాజీ ఎంపీ ప్రతాప్‌సింహ స్పందిస్తూ మైసూరు రాజ కుటుంబంపై సిద్దరామయ్య నిరంతరంగా కక్ష కట్టారన్నారు. ఇంతకాలం దేవరాజ్ అరసుకంటే గొప్పవారని పొడిగించుకున్నారని, ప్రస్తుతం మైసూరు రాజ కుటుంబానికి పోల్చుకుంటున్నారన్నారు. కేఆర్ఎస్ డ్యాం నిర్మించింది రాజకుటుంబమని తెలుసుకుంటే చాలన్నారు.

విద్యార్థులు సంస్కారాన్ని నేర్చుకోవాలి

» నిర్మలానందనాథస్వామిజీ




బీజీఎస్ వైభవ్ ఉత్సవంలో నిర్మలానందనాథస్వామిజీ తదితరులు

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మన ప్రాచీన సంస్కృతితోపాటు సంస్కారాన్ని నేర్చుకోవాలని ఆదిచుంచనగిరి మఠాధిపతి డాక్టర్ నిర్మలానందనాథస్వామిజీ అభిప్రాయపడ్డారు. ఉత్తరహళ్ళిలోని బీజీఎస్ వైభవ్ ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి తన మెదడు శక్తిని ఉపయోగించుకోవాలన్నారు. ఆధునికత కూడా కంటికి కనిపించని రీతిలో పాఠాలు నేర్పుతుందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ ముఖ్యమన్నారు. ఎస్‌జేబీ గ్రూప్ విద్యాసంస్థల ఎండీ ప్రకాశనాథస్వామిజీ, నటులు ధ్రువసర్జాతోపాటు రాజీవ్‌గాంధీ మెడికల్ యూనివర్సిటీ కులపతి భగవాన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

హాసన్ జిల్లాకు మంత్రి పదవి ఇస్తా

● ముఖ్యమంత్రి సిద్దరామయ్య

బెంగళూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): హాసన్ జిల్లాకు మంత్రి పదవి ఇస్తామని శివలింగేగౌడ మంత్రి అయ్యేందుకు తగిన అనుభవం కల్గినవారని సీఎం సిద్దరామయ్య అభిప్రాయపడ్డారు. శనివారం హాసన్ జిల్లా అరసికెరెలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శివలింగేగౌడ ఇప్పటికే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని రానున్న ఎన్నికల్లోనూ ఆయన గెలుస్తారని భరోసా ఇచ్చారు. నా సొంత నియోజకవర్గం వరుణ, చాముండేశ్వరిలకంటే ఎక్కువ అభివృద్ధి పనులు అరసికెరెలో జరిగాయన్నారు. మేం అభివృద్ధి పనులకు రూ.1.20 లక్షలకోట్లు ఖర్చు చేస్తూనే గ్యారెంటీలకు 56వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గ్యారెంటీలతోనే రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీకి వెనుకబడిన కులాల గురించి అర్థమైందన్నారు. మైసూరులో బీజేపీకంటే ఎక్కువ అభివృద్ధి పనులు మేమే చేశామన్నారు. 750 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన, ప్రారంభం చేశారు. డీసీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ అరసికెరెలో అభివృద్ధి పనులకు కొదవ లేదన్నారు. కొన్నేళ్లకాలంగా ఒక లక్ష్యంతో నియోజకవర్గాన్ని శివలింగేగౌడ అభివృద్ధి చేస్తున్నారన్నారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1625.43	1,631.99
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	44,348	87,766
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	46,016	83,766
నీటి నిల్వ (టీఎంసీలు)	77.91	101.73

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి



బళ్లారి, జూలై 26(ఆంధ్రజ్యోతి): బళ్లారి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బెస్ట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస రెడ్డి, సెక్రటరీగా డీ.హెచ్. శివానంద, ట్రెజరర్‌గా భరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం 2025-26 ఏడాదికి క్లబ్ కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బళ్లారి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

బియ్యం స్వాధీనం



అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం లారీ

బళ్లారి సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అరలిగనూరు నుంచి సిరుగుప్ప పట్టణం వైపు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మూడు వాహనాలను శనివారం ఉదయం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 385 బస్తాల బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు సిరుగుప్ప తాలూకా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎం.విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్మినా, కొన్నా కఠినచర్యలు తప్పవన్నారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై వివిధ చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ సిరుగుప్ప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలైంది.

ఇంట్లో పేలిన ఫ్రిడ్జ్





ఇంట్లో నుంచి వస్తున్న పొగ

కాలిపోయిన సామాన్లు

కంప్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 13వ వార్డులో సండూరు నివాసి షరీఫ్ సాబ్ నివాసంలో శనివారం ఉదయం ఫ్రిడ్జ్ పేలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఫ్రిడ్జ్ పేలుడుతో ఇంటి నుంచి పొగలు వ్యాపించడంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. యజమాని షరీఫ్ సాబ్ మాట్లాడుతూ చిన్నగా మోతాదు శబ్దం వచ్చి ఒక్కసారిగా ఫ్రిడ్జ్ పేలిందన్నారు. విషయం తెలుసుకున్న కేఈబీ అధికారి వినోద్ అక్కడ చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫ్రిడ్జ్‌లో ఓల్టేజీ కారణంగా ఇలా జరిగే అవకాశం ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

అనారోగ్యంతో ఆడపులి మృతి

విజయనగర్, జూలై 26(ఆంధ్రజ్యోతి): కమలాపురంలోని అటల్ బిహార్ వాజ్‌పేయి జూలోని సింధు(17) అనే ఆడపులి శనివారం మృతి చెందింది. వయోభారం కారణం, అనారోగ్యంతో కన్నుమూసినట్లు జూ డిప్యూటీ కన్జర్వేటర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ నాయక్ మీడియాతో తెలిపారు.

బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

● పిల్లల రక్షణ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా సెషన్స్ కోర్టు న్యాయాధికారి కేజీ శాంతి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయాధికారి కేజీ శాంతి

బళ్లారి సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): పిల్లలను రక్షించడానికి చట్టాలను రూపొందించడమే కాకుండా, వారి అభివృద్ధికి మంచి వాతావరణాన్ని కల్పించాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, న్యాయాధికారి కేజీ. శాంతి సూచించారు. జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థ, రీడ్స్ సంస్థ, పాఠశాల విద్య అక్షరాస్యత శాఖ , బళ్లారి ఆటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని జిల్లాకోర్టులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల రక్షణ కోసం చట్టాలు అనే పుస్తకాన్ని విడుదల చేశారు. పిల్లలు దేవుడితో సమానమని,ఇంట్లో పాఠశాలలో వారి ఎదుగుదలకు దోహదపడే అనుకూల వాతావరణం ఉండేలా చూడాలన్నారు. దేశంలో బాల కార్మికులు, బిక్షాటన , మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు, పోక్సో వంటి పరిణామాలు పెరగడం విచారకరమన్నారు. పేదరికం , నిరక్షరాస్యతే వీటికి ప్రధాన కారణమన్నారు. బాలల రక్షణలో ఎన్జీఓల పాత్ర కూడా ముఖ్యమైనదని, ఈ పుస్తకాన్ని జిల్లాన్యాయసేవల అథారిటీ , రీడ్స్ ఇన్స్టిట్యూట్ ,వివిధ విభాగాల సహకారంతో రూపొందించారు. పాఠశాలలు, గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి బిడ్డకు ఒక చెట్టు ,ప్రతి పాఠశాలకు ఒక అడవి అనే ప్రచారం కింద అన్ని పాఠశాలల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. పిల్లలకు చట్టాలు ఎంత ముఖ్యమో పర్యావరణంలో చెట్లు కూడా అంతే ముఖ్యమైనవన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులైన వీర సైనికులకు న్యాయాధికారి నివాళులర్పించారు.ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌ప్రశాంత్‌కుమార్ మిశ్రా అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళ్యాణ కర్ణాటక పరిధిలోని పిల్లల విద్యాభివృద్ధికి మరింత ప్రాధ్యానం ఇవ్వాలన్నారు. పిల్లల రక్షణ కోసం చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వాటి గురించి ఇతరులకు తెలియ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి జిల్లా న్యాయ సేవల అథారిటీ ,జిల్లా యంత్రాంగం, అన్ని శాఖలు చేతులు కలపాలన్నారు. కర్ణాటక బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యుడు రాఘవేంద్ర పుస్తకాన్ని పరిచయం చేశారు. హంపి విశ్వవిద్యాలయ అభివృద్ధి అధ్యయన విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జనార్దన్ ఒక వర్క్‌షాపును నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ప్రముఖులు మొక్కలు నాటి ప్రతి బిడ్డకు ఒక చెట్టు ప్రతి పాఠశాలకు ఒక అడవి ప్రచారం కింద కోర్టులో మొక్కలు నాటారు. ఈసందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి, న్యాయాధికారి రాజేశ్ హొసమనె, ఆటవీశాఖ అసిస్టెంట్ కన్జర్వేటర్ రోషన్‌కుమార్, జిల్లా కోర్టులోని వివిధ న్యాయమూర్తులు, అన్ని ఫీల్డ్ ఎడ్యుకేషన్ అధికారులు,బీఆర్‌సీ, సీఆర్‌సీ, ఈసీఓ, లేబర్ ఆఫీసర్లు, చిల్డ్రన్ స్పెషల్ పోలీస్ యూనిట్ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,పారాలీగల్ వాలంటీర్లు,అన్ని స్వచ్ఛంద సంస్థల అధిపతులు, రీడ్స్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

హామీ పథకాలతో మహిళలకు సాధికారత

●మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సౌమ్యరెడ్డి



మాట్లాడుతున్న సౌమ్యరెడ్డి

బళ్లారి సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హామీ పథకాల ద్వారా మహిళలకు సాధికారత కలిగిందని, దీని వల్ల కోట్లాది మంది మహిళలు ప్రయోజనం పొందారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సౌమ్యరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలో మీడియాతో మాట్లాడిన ఆమె 'శక్తిపథకం' కింద 500కోట్ల మంది బస్సుల్లో ప్రయాణించారని, వారు పనికి, తీర్థ యాత్రలకు, స్వస్థలాలకు ప్రయాణిస్తూ లాభం పొందుతున్నారన్నారు. వారు గృహలక్ష్మి డబ్బును ఆదా చేసి అవసరమైన పనులకు ఉపయోగిస్తున్నారు. దీని వల్ల మహిళా సాధికారత సాధ్యమైందన్నారు. గృహలక్ష్మి డబ్బు విడుదల్లో జాప్యం గురించి మాట్లాడుతూ డబ్బు ఆలస్యం అవుతోంది కాబట్టి రావడం లేదని చెప్పడం తప్పు అన్నారు. మహిళా కాంగ్రెస్ బళ్లారి జిల్లా యూనిట్‌లో ఎటువంటి గందరగోళంలేదు. ఇంటి విషయంలో ఎప్పుడూ చిన్న చిన్న వివాదాలు ఉంటాయి. వీటన్నింటినీ మేమే పరిష్కరించుకుంటామన్నారు. ఈసందర్భంగా డీసీసీ జిల్లాధ్యక్షుడు అల్లం ప్రశాంత్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మంజుళ తదితరులు హాజరయ్యారు.

పొలాల్లో మొసలి.. బెంబేలెత్తిన రైతులు



హడగలి వద్ద ప్రత్యక్షం అయిన మొసలి

కంప్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర నదిలో నీరు పోటెత్తుతుండంతో నదిలో ఉన్న మొసలి ఒడ్డుకు చేరింది. శనివారం విజయనగరం జిల్లా హువిన హడగలి ప్రాంతం వద్ద నదిలో నుంచి పొలాల్లోకి మొసలి రావడాన్ని గమనించిన రైతులు పరుగులు తీశారు. రైతులు కేకలు వేయడంతో చివరకు మొసలి నదిలోకి వెళ్లింది.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

● వంతెన పనులకు భూమిపూజలో ఎమ్మెల్యే గణేష్



బ్రిడ్జి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి): కంప్లి, కురుగోడు తాలుకాలను పూర్తిగా అభివృద్ధి చేపట్టి జిల్లాలోని మాదిరి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. శనివారం కురుగోడు తాలుకా పరిధిలోని సిద్దమ్మనహళ్లి గ్రామం వద్ద నూతన బ్రిడ్జికి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా వర్షాకాలంలో రైతులు, ప్రజలు ప్రయాణికులు కురుగోడు, కుడితిని వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొనేవారు వారిని దృష్టిలో వుంచుకుని అభివృద్ధి పనులకు చేపట్టి మున్ముందు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రెండు తాలుకాల్లో ప్రతి గ్రామంలో పూర్తిగా అభివృద్ధి చేపట్టామన్నారు. ఈ గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు తెలియజేస్తే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. రైతులు వెళ్లే రోడ్లు కానీ ప్రజలు తిరిగే రోడ్లు గానీ పూర్తిగా అభివృద్ధి చేపట్టామన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. రానున్న ఎన్నికలతో అభివృద్ధి కార్యక్రమాలే శ్రీరామరక్ష అవుతాయన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు పార్టీలు విడనాడి ముందుకు రావాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు యశోదమ్మ, ఉపాధ్యక్షుడు సుంకప్ప, హరీష్ రెడ్డి, సురేష్ రెడ్డి, రామన్న, హనుమంతరెడ్డి, హేమంత్ రెడ్డి, రామాలి గ్రామ పంచాయతీ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

3న స్టీల్ సిటీ రన్

● జెర్సీలను ఆవిష్కరించిన ఫౌండేషన్ అధ్యక్షుడు సోమనాథ్

బళ్లారి సిటీ, జూలై 26(ఆంధ్రజ్యోతి): బళ్లారి సైక్లిస్ట్, రన్నర్స్ ఫౌండేషన్ ఆరోగ్యం, శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆగస్టు 3న నగరంలో స్టీల్ సిటీరన్ ను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అథ్లెట్లకు అందజేసే జెర్సీలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సోమనాథ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ శారద మాట్లాడుతూ వరుసగా నాల్గవ ఏడాది పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. రన్ విజ్డమ్ ల్యాండ్ స్కూల్ ప్రాంగణం నుంచి మోకా మార్గం ద్వారా జరుగుతుందన్నారు. మొదట 10, తరువాత 5, 3కి.మీ పరుగు ఉంటుందన్నారు. 10, 5కిలోమీటర్ల పరుగులకు బహుమతి ట్రోఫీలు ఉంటాయన్నారు. 3కి.మీ ఫన్ రన్‌లో పాల్గొనే వారికి మాత్రమే పతకాలు లభిస్తాయన్నారు. మొత్తం ప్రైజ్ మనీ రూ.5, 25లక్షలు, అందరికీ జెర్సీ అందజేయబడుతుందన్నారు. స్త్రీ, పురుష విభాగాల్లో బహుమతులు అందజేస్తామన్నారు. 14రాష్ట్రాల నుంచి అథ్లెట్లు రానున్నారని, దీని కోసం 4వ, 5వ స్థానాల్లో నిలిచిన బహుమతులు స్థానికులకు రిజర్వ్ చేయబడ్డాయన్నారు. నాలుగువేల మంది పేర్లు నమోదు చేసుకున్నారని, వారిలో 20శాతానికిపైగా మహిళలు ఉన్నారన్నారు. అంతర్జాతీయ రన్నర్ కుమారి సుదీక్ష ను సత్కరిస్తున్నారన్నారు. మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ బి.కే.సుందరమూర్తి, కోశాధికారి వినోద్ జైన్ పాల్గొన్నారు.



అథ్లెట్లకు అందజేసే జెర్సీలను విడుదల చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



ఏబీసీ కేంద్రం వద్ద ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, మేయర్ నందీష్‌బాబు

నగరంలో ఏబీసీ కేంద్రం ప్రారంభం

● వీధి కుక్కల నియంత్రణే లక్ష్యం : మేయర్

బళ్లారి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో వీధి కుక్కల ఉత్పత్తి అదుపు చేసేందుకు కార్పొరేషన్ తరుపున జంతువుల ఉత్పత్తి కేంద్ర(ఏబీసీ)ను శనివారం ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ నందీష్ బాబు, ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వీధి కుక్కల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతోందని, దీని కారణంగా వీధులు, ప్రధాన రోడ్లపైన జనం తిరిగేందుకు భయపడాల్సి వస్తోందన్నారు. విద్యార్థులు, చిన్నపిల్లలు వీధుల్లో తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కుక్కల సంతతి పెరగకుండా వీధి కుక్కలకు ఇంజక్షన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వారంలో రెండు రోజుల పాటు పశువైద్యులులతో కుక్కల ఉత్పత్తి నివారణకు సూధులు వేస్తారన్నారు. దీనికోసం నగరంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏబీసీ, ఏఆర్‌సీ కేంద్ర ప్రారంభం కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయం వద్ద వాల్మీకి సంఘాల ఆందోళన

● దాడి జరిగినా కేసు నమోదు చేయలేదని ఆగ్రహం



ఎస్పీ కార్యాలయం ముందు నిరసనలో వాల్మీకి సంఘం నాయకులు

బళ్లారిరూరల్, జూలై26(ఆంధ్రజ్యోతి) : నగరంలో హరిశ్చంద్ర నగర్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై వాల్మీకి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. మహిళలు, పురుషులు విమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఎమ్మెల్సీ చేయించుకున్నప్పటికీ రూరల్ పోలీసులు గత మూడు రోజులుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ ఎస్పీ రవికుమార్ సమక్షంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి ముందు రోడ్డుపై ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు ప్రారంభమైన గొడవ హింసాత్మకంగా మారిందన్నారు. ద్విచక్ర వాహనదారులు రాంబాబు, ఉమేష్ 15 నుండి 20 మంది ఇంటికొచ్చి కర్రలతో దాడి చేసి దుర్భాషలాడారన్నారు. అసభ్యకరమైన పదాలు ఉపయోగించి కులం పేరుతో ధూషించి, హత్యాప్రయత్నం చేశారన్నారు. ఈ ఘటనలో గాయపడ్డ వీరు రూరల్ పోలీసులు కేసు చేయగా మూడు నుంచి నాలుగు రోజులుగా సూరి, అంజి, వెంకటేష్, రాంబాబు, ఉమేష్ ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అడిషనల్ ఎస్పీకు వినతిపత్రం అందజేశారు. ఎస్పీ దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసుకున్నారు. ఆందోళనలో అఖండ కర్ణాటక వాల్మీకి నాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జోళదరాసి తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రాజ్య ఉపాధ్యక్షులు జనార్దన్ నాయక్, వాల్మీకి సంఘం నాయకులు వీకే బసప్ప, అడ్వకేట్ జయరాం, వాల్మీకి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు



కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

సిరుగుప్ప, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో డ్రైనేజీ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. సిరుగుప్ప పట్టణంలోని 30వ వార్డులో రూ.10 లక్షలతో పనులు జరుగుతున్నాయి. మురికివాడ ప్రాంతాల్లో ఎన్నో యేళ్లుగా డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. స్థానిక కౌన్సిలర్ రాము వినతిమేరకు నగరసభ అధికారులు ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఆ వార్డు ప్రజలు డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

పేటె ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



సిరుగుప్ప, జూలై26 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శనివారం పురస్కరించుకుని పేటె ఆంజనేయ స్వామికి కన్నుల పండువగా పుష్పాలంకార సేవలు నిర్వహించారు. సిరుగుప్ప పట్టణం దేశనూరు రోడ్డు మార్గంలో వెలసిన పేటె ఆంజనేయస్వామికి ప్రధాన అర్చకులు శ్యామాచార్య పుష్పాలంకార సేవలు, పంచామృతాభిషేకం, ఆకుల పూజ మహామంగళహారతి నిర్వహించారు. భక్తులు దర్శనం కోసం పోటెత్తారు. ధూపదీప నైవేద్యాలతో పూజలు జరిపారు.

మద్యం తాగి విధులకు హాజరు

రాయచూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మస్కి తాలూకా గోనాళ గ్రామం అంబానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ నింగప్పను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మద్యం తాగి విధులను హాజరవుతున్న ఆయన వ్యవహారం కొన్నాళ్లుగా వివాదాస్పదమైంది. ఇటీవల ఫుల్‌గా తాగొచ్చి పాఠశాల మధ్యాహ్న భోజనం వండే గది ముందు పడుకుని ఉండడాన్ని వీడియోలు చిత్రీకరించిన కొందరు గ్రామస్థులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి సింధనూరు క్షేత్ర శిక్షణాధికారి బసవలింగప్ప శనివారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గతంలో పాఠశాలలో వంట పని చేసే మహిళల పట్ల సహితం హెడ్ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తించాడని పలు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పలు సార్లు హెచ్చరికలు చేసినా హెడ్ మాస్టర్ ప్రవర్తన మారలేదని గ్రామస్థులు తెలిపారు. ఎట్టకేలకు సస్పెండ్ కావడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

పక్కింటిపై వాలిన భారీ భవనం

రాయచూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): నాలుగు అంతస్తుల భవనం ఒకటి వాలి పక్క ఉన్న ఇంటి పై పడడంతో స్థానికులు బెంబేలెత్తారు. శనివారం నగరంలోని మోతీ మస్జీద్ కాలనీలో మసీద్ పక్కన రోడ్డుకు అనుకుని ఉన్న భవనం పక్కకు వాలిపోయింది. ఈ భవనంలో సివిల్ ఇంజనీర్ నివాసం ఉండడం, 14 ఏళ్ల క్రితం స్వయంగా ఆయనే ప్లాన్ వేసి నిర్మించిన ఈ బిల్డింగ్ వాలిపోవడం చర్చనీయాంశంగా మారింది. పునాదుల్లోకి డ్రైనేజీ నీటి రావడంతో గోడ వాలినట్లు స్థానికులు తెలిపారు. పై అంతస్థులు ఉన్న ఇంటిని సహితం ఖాళీ చేయించగా శనివారం తెల్లవారుజామున అకస్మాత్తుగా నాల్గవ అంతస్థు కుప్పకూలి పక్కన ఉన్న ఇంటి పై వాలింది. ఈ విషయం తెలుసుకున్న మహానగర పాలిక మేయర్ సాజీద్ సమీర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణకు ఆదేశించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

హోసూరు జోన్

నేడు అన్నమాచార్య జయంతి

హోసూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): హోసూరు తాలూకా ఆంధ్ర సాంస్కృతిక సమితి, తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో 616వ తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి ఆదివారం జరగనుంది. నగరంలోని ఆంధ్ర సాంస్కృతిక సమితి భవనంలో ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఉదయం 10.30 గంటలకు ఎంపీ గోపినాథ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించనున్నారు. స్థానిక కళాకారుల బృందంచే సప్తగిరి సంకీర్తన కొనసాగనుంది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వై ప్రకాశ్, టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు లలితాంబ, తళి ఎమ్మెల్యే టీ రామచంద్రన్, వేపనహళ్ళి ఎమ్మెల్యే కేపీ మునిస్వామి, మేయర్ సత్య, డిప్యూటీ మేయర్ ఆనందయ్య విచ్చేయనున్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు హరికథ, భోజన విరామం అనంతరం 3 గంటలకు సంగీత విభావరి, 5.30 గంటలకు హరికథ 2 తదుపరి మంగళహారతి ఉంటాయని కార్యక్రమ సమన్వయకర్త రామచంద్రప్ప తెలిపారు.

రైల్వే అండర్‌పాస్ వద్ద ట్రాఫిక్‌జామ్‌తో ఇబ్బందులు



వాహనాలు ఆగిపోవడంతో ఇబ్బంది పడుతున్న నగరవాసులు

హోసూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): హోసూరు రైల్వే స్టేషన్ సమీపానగల అండర్‌పాస్ మార్గం చిన్నదిగా ఉంది. ఏదైనా ఒకవైపు నుంచి బస్సులు, లారీలు వచ్చినవేళ ద్విచక్రవాహనదారులు అంతవరకు వేచి ఉండాల్సిన పరిస్థితి. శనివారం ఉదయం ఈ మార్గంలో ఒక ట్రక్కు అకస్మాత్తుగా ఆగిపోయింది. సమాచారం అందుకున్న హోసూరు పోలీసులు అక్కడికి చేరుకుని ట్రక్కుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం నెలకొంది.



రింగ్‌రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు

రింగ్ రోడ్డుపై టౌన్ సర్వీసులకు అనుమతివ్వాలని వినతి

హోసూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): హోసూరు ఇన్నర్ రింగ్ రోడ్డుపై టౌన్‌బస్సు సర్వీసులను నడిపేందుకు అనుమతించాలని ప్రజలు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. పదేళ్లక్రితం హోసూరులో ఔటర్‌రింగ్‌రోడ్డు ప్రాజెక్టు పూర్తి చేశారు. ఈ రహదారి హోసూరులోని అన్ని ప్రధాన రహదారులను కలుపుతుంది. సుమారు 8.4 కిలోమీటర్లు పొడవు ఉంది. కృష్ణగిరి రోడ్డులోని చంద్రచూడేశ్వర కొండ ఆలయం వెనుక బెంగళూరు రోడ్డులోని ఇఎస్ఐ హాస్పిటల్ సమీపాన ముగుస్తుంది. ఇది తళి రోడ్డు, డెంకణీకోట్టై రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, రాయకోట్టై రోడ్డు, బెంగళూరు నేషనల్ హైవే, కృష్ణగిరి నేషనల్ హైవే వంటి ప్రధాన రోడ్లను కలుపుతుంది. మునీశ్వరనగర్, కొత్తూరు, మట్టం అగ్రహారం, జేఎంసీ గార్డెన్స్, శివశక్తి నగర్, టీఎన్‌హెచ్‌పీ ఏరియా 10 నివాస ప్రాంతాలు, వల్లువర్‌నగర్, భారతీదాసన్‌నగర్, గోకుల్‌నగర్ తదితర ప్రాంతాలు బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. ఈ రోడ్డుకు ఇంకా టౌన్‌బస్సులు అనుసంధానం చేయలేదు. హోసూరు బస్టాండ్ నుంచి రింగ్‌రోడ్డులోని వివిధ ప్రదేశాలకు వెళ్లడానికి సాధారణ ప్రజలు ఆటోలలో రూ.150-200వరకు చెల్లిస్తారు. దీంతో రింగ్‌రోడ్డు ప్రాంత ప్రజలు ప్రజారవాణా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా పాలకులు ఈ అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఎల్లమ్మదేవి ఆలయంలో మండల పూజ



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్

హోసూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): టీవీఎస్‌నగర్‌లోని ఎల్లమ్మదేవి, కైలాసనాథేశ్వర ఆలయంలో 45రోజుల మండల పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శనివారం గణపతి హోమం, కళశపూజ, నవగ్రహ హోమం, దుర్గాహోమం, రుద్ర హోమం, పుణ్యాహవచనం జరిగాయి. మధ్యాహ్నం మంగళారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్, మేయర్ సత్య, మాదేశ్వరన్, పన్నులసాయి కమిటీ చైర్మన్ చెన్నీరప్ప సహ టీవీఎస్‌నగర్, అందివాడి, మునీశ్వర్‌నగర్ తదితర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.